# నిజం

—ఉన్నవ మదనమోహనరావు

"పోస్ట్.." అన్న పిలుపుతో కుర్చీలోంచి లేచివెళ్ళి లెటర్ అందుకున్నాను. గోపాలం దగ్గరనుండివచ్చింది. హైదరాబాదు వస్తున్నాను ఆదివారంనాడు స్టేషన్‌కి రమ్మని వ్రాశాడు

గోపాలం వస్తున్నాడంటే చాలాసంతోషం కలిగింది. గోపాలం నాప్రాణస్నేహితుడు. జాలీగావుంటాడు. వాగుతుంటాడు ఎప్పుడూ ఏదోఒక ఎడ్వంచర్ చేస్తూనేవుంటాడు ఒక్కొక్కసారి తగాదాలుకూడ నెత్తిమీదకు కొనితెచ్చుకొనేవాడు.

అయితే గోపాలానికీనాకూ ఏవిషయంలోనూ ఏకాభిప్రాయంవుండేది కాదు. మాఇద్దరి స్వభావాలేవేరు. అయినా ఇవేవీ మాస్నేహానికి అడ్డురాలేదు.

గోపాలం నేనూకలిసి బి ఎ దాకా చదివాం. ఎటొచ్చీ పోస్టుగ్రాడ్యుయేషన్ దగ్గర విడిపోవలసివచ్చింది వాడికి వైజాగ్‌లో సీటువచ్చింది నేను భోపాల్ వెళ్ళవలసివచ్చింది.

గోపాలం నా పెళ్ళికి వస్తాడేమోనని ఎదురుచూశాను. రాలేదు. తరువాత ఉత్తరంవ్రాసి సంజాయిషీచెప్పుకున్నాడు. వివాహవిషయంలో వాడికి కొన్ని విచిత్రమైన అభిప్రాయాలున్నాయి ముందుగా ప్రేమించనిది పెళ్ళిచేసుకోగూడదంటాడువాడు. ముందుగా వధూవరులు మనసువిప్పి మాటాడుకొన్న తరువాతనే వివాహానికి సిద్ధపడాలని వాడి ఆశయం. అలా ముందుగా ప్రేమించి పెళ్ళాడటంలో ఒక 'థ్రిల్' వుంటుంటాడు అందుకోసంముందుగా ప్రేమించబోయి ఒకటిరెండుసార్లు అల్లరిపాలయ్యాడుకూడ. అయినా పట్టువీడని విక్రమార్కుడిలా 'పూర్వానురాగం' లేనిదె పెళ్ళిచేసుకోనని భీష్మించుకున్నాడు.

గోపాలం మా యింటికి వస్తున్న తొలి అతిధి. సరోజ కాపురానికి వచ్చి వారం రోజులే అయింది. మా కొత్త కాపురంలో మొదటి అతిథిగా వస్తున్న గోపాలం నా బాల్య స్నేహితుడు అని సరోజకు చెప్పినప్పుడు సరోజకూడ చాలా సంతోషించింది.

ఆదివారం వచ్చింది. నేను గోపాలాన్ని రిసీవ్ చేసికోటానికి స్టేషనుకు వెళ్ళాను. సరోజ వంటపనిలో వుండిపోయింది. గోపాలం వచ్చాడు. ఆటోలో యింటికి వస్తుంటే, దారి పొడవునా ఏవో చెబుతూనే వున్నాడు పుల్‌స్టాపులూ, కామాలు లేకుండానే మిగిలిన స్నేహితుల గురించి, జాబ్ కోసం తను పడుతున్న తిప్పలు గురించి చెబుతూనే వున్నాడు.

ఇంటికిరాగానే "మీట్ మై వైఫ్ సరోజ" అంటూ పరిచయం చేశాను. సరోజను చూడగానే గోపాలం ఉలిక్కి పడ్డాడు.

సరోజకూడ కొద్దిగా కంగారుపడినట్లనిపించింది. ప్రతినమస్కారం చేసింది.

అంతవరకూ దారి పొడవునా వాగుతూనేవున్న గోపాలం మౌనవ్రతం ప్రారంభించాడు.

భోజనాలయ్యాయి గోపాలం అతిస్వాక్తిగా మౌనం వహించటం నాకు ఆశ్చర్యం కలిగించింది. కారణం వాడి నోరు ఎప్పుడూ మూతబడదు సరోజనుచూసి బిడియపడుతున్నాడేమోననుకోటానికి ఆస్కారంలేదు ఎందుకంటే వాడికి కొత్తా పాతా లేదు. పది నిముషాల్లో ఎంతటి కొత్తవాళ్ళతో అయినా పదేళ్ళనుంచీ పరిచయమున్నవాడిమాదిరిగా మాటాడగలడు

వాడి మౌనం ఎందుకో నాకు అర్థంకాలేదు. ఎన్ని ప్రశ్నలడిగినా ముభావంగా, ముక్తసరిగా జవాబివ్వటం మొదలెట్టాడు.

ఆదివారం కాబట్టి సాయంత్రం ముగ్గురం గార్డెన్‌కు పోదామని ప్రపోజ్ చేశాను

సరోజ "వంటపని చూసుకోవాలి మీరిద్దరూ వెళ్ళండి" అన్నది.

నేనూ, గోపాలం గార్డెన్‌కి వెళ్ళాం వాడి ముఖంమీద విషాదచ్ఛాయలు ఇంకా తొలగిపోలేదు- గార్డెన్‌లో కూర్చున్నాక నేనే అడిగాను "ఎందుకురా విచారంగా ఉన్నటనిపిస్తున్నావ్? ఏమయింది?" అని.

"అవునురా విచారంగానే వున్నాను. ఐతే నా గురించి కాదు. నీ గురించే" అన్నాడు గోపాలం సీరియస్‌గా.

"నా గురించా?" అదిరిపడ్డాను నేను.

"అవునురా నీ గురించే నా బాధ" అన్నాడు గోపాలం జాలిగా నా వైపు చూస్తూ.

"నాకు మరీ ఆశ్చర్యం వేసింది. వీడు నా గురించి బాధపడే విషయం ఏమిటా అని.

"ఏమిటో చెప్పరా? వెధవ సస్పెన్సు నీవూను" అన్నాను విసుగ్గా.

**ఆఫీసులో సెలవుదొరక్క గోపాలం పెళ్ళికి వెళ్ళలేకపోయాను. అయితే గోపాలం దంపతుల్ని కలుసుకునే అవకాశం నాకు త్వరలోనే కలిగింది. ఆఫీసు పనిమీద ఢిల్లీ వెళ్ళవలసివచ్చింది. గోపాలానికి ముందుగానే జాబు వ్రాశాను. స్టేషనుకు రమ్మని. గోపాలం స్టేషనుకు వచ్చాడు.**

"సరోజ గురించిరా. నీ మిసెస్ సరోజ గురించిగా నే చెప్పేది. సరోజకు మూర్ఛల వ్యాధివుంది. నీవు ఆ మూర్ఛల రోగితో ఎలా సంసారం చేస్తున్నావో అని నా బాధ". ఎంతో బాధపడుతూ సీరియస్‌గా అన్నాడు గోపాలం

నాకు నవ్వాగలేదు "ఎవర్రా నీకుచెప్పింది సరోజకు మూర్ఛలని ? గుర్రంలా తిని తిరుగుతుంటేనూ !" అన్నాను.

"నే చెప్పింది నిజంగా ! సరోజ ఇంతకు ముందే నాకు తెలుసు. వైజాగ్‌లో నేను ఫైనల్ చదివేటప్పుడు తను ప్రీవియస్‌లో వుండేది. సరోజే ఒకినాడు స్వయంగా చెప్పిందీ విషయం నాతో. ఇంతకూ సరోజ కాపురానికి వచ్చి ఎన్నాళ్ళయింది ?" అడిగాడు గోపాలం

"ఒక నాగిం ంయింది" అన్నాను.

"అందుకే నీకింకా తెలిసినట్లు లేదు. నెలకు రెండు మూడు సార్లయినా సరోజకు ఫిట్స్ వస్తాయిరా"

గోపాలం ఎంతో సీరియస్ చెప్పినా నాకెందుకో నమ్మబుద్దికాలేదు.






నిజంగా సరోజ వచ్చి వారం రోజులే అయింది। ఈవారంలోనూ, అంతకుముందు పెళ్ళిలోనూ సరోజకు ఎలాంటి ఫిట్స్ రాలేదు। మరి గోపాలం అంత సీరియస్‌గా చెప్తున్నాడు। వాడికి నాతో అబద్ధం ఆడాల్సిన పనేముంది? సరోజ కూడా గోపాలాన్ని చూసినప్పుడు ఒక విచిత్రమైన భయాన్ని పొందినట్లు అప్పుడు నాకు స్ఫురించింది. ఇందులో ఏదో వుందనే అనుమానం కలిగినది నాకు।

'పోనీలేరా నీవు బాధపడకు। ఇంటికి వెళ్ళి సరోజను అడిగి అసలు విషయం తెలిసికొందాం' అన్నాను.

నాలో గోపాలం అనుమాన బీజం నాటాడు। నాకెందుకో సరోజ 'నాకేం మూర్ఛల వ్యాధి లేదు' అని చెప్తే బాగుండుననిపించింది।

* * *

మేము ఇంటికి వెళ్ళేసరికి సరోజ ఎదురు చూస్తూ కూర్చుంది. రాగానే టీ తెచ్చింది. ముగ్గురం టీ తాగుతూ కూర్చున్నాం।

"గోపాలం నీ గురించి ఏం చెప్పాడో తెలుసా సరోజా" అన్నాడు సరోజవైపు పరిశీలనగా చూస్తూ.

'ఏం చెప్పారు?' అన్నట్లుగా చూసింది సరోజ.

"నీకు మూర్ఛలవ్యాధి వుందనీ. నెలకు రెండు మూడుసార్లయినా ఫిట్స్‌లా వస్తాయని చెప్పాడు।" అన్నాను.

సరోజ పకపకా నవ్వింది. "అయితే మీకింకా గుర్తున్నదన్నమాట....!" అంటూ గోపాలంవైపు చూసి నవ్వసాగింది.

"అసలు ఏం జరిగిందంటే మీ గోపాలం గారు పైనాగ్‌లో ఫైనల్ చదివేటప్పుడు నేను ప్రీవియస్‌లో వుండేదాన్ని.... రోజూ లైబ్రరీకి వెళ్ళేదాన్ని। అక్కడ గోపాలంగారు ప్రతిరోజూ కన్పడేవారు। అలా కొన్నాళ్ళయిన తరువాత నాకు విష్‌చేయటం మొదలెట్టారు। నేను కూడా మర్యాదకోసం విష్ చేస్తుండేదాన్ని. తరువాత ఒకరోజు నా పేరు అడిగారు. ఆ తరువాత ఒకరోజున 'సరోజ గారూ! మీతో ఏకాంతంగా మాట్లాడాలనుకొంటున్నాను 'ఒకసారి రాగలరా?' అన్నారు.

నాకు ఎందుకో ఆయన్ని ఏడిపించాలనిపించింది.

నేనే మీతో మాట్లాడాలనుకొంటున్నాను అన్నాను.

గోపాలంగారు చాల సంబరపడ్డారు. 'అయితే ఈ సాయంత్రం బీచికి వెళదామా?' అన్నారు.

నేను 'సరే' అనట్లుగా తల వూపాను.

"నా వూహ కరక్టే అయింది. బీచిలో గోపాలంగారు ఎంతో సీరియస్‌గా 'సరోజ గారూ. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీకు ఇష్టమయితే మనం వివాహం చేసుకొంటే ఎలా వుంటుంది' అన్నారు.

"చాల బావుంటుంది. కాని ఒక విషయం ముందుగా మీకు చెప్పాలనుకుంటున్నాను!" అన్నాను నేను

"చెప్పండి. తప్పకుండా" అన్నారు గోపాలంగారు.

"మరేంలేదు... నాకు చిన్నప్పటినుంచీ మూర్ఛలవ్యాధి వుంది. నెలలో రెండు మూడు సార్లయినా ఫిట్స్ వచ్చి పడిపోతుంటాను. ఎన్ని మందులు వాడినా ఎంతమంది డాక్టర్లకు చూపించినా వ్యాధి తగ్గకపోగా రోజురోజుకు ముదిరిపోతున్నది. ఈ సంగతి మీకు తెలపటం నా ధర్మం అనుకొంటాను. నా రోగంగురించి దాచి మిమ్మల్ని మోసంచేయటం నాకిష్టంలేదు అని సీరియస్‌గా పోజుపెట్టి అన్నాను.

'మీరు ఇంత ఫ్రాంక్‌గా చెప్పినందుకు థ్యాంక్స్' అన్నారు గోపాలంగారు.

'నిజం ఏనాటికైనా దాగదుకదండీ' అన్నాను వస్తున్న నవ్వును బలవంతాన ఆపిపెట్టుకుంటూ.

* * *

అంతే ఆ తరువాత గోపాలంగారు మరి నాకు కన్పించలేదు ఈరోజు మీ స్నేహితునిగా దర్శనమిచ్చారు" అన్నది. సరోజ నవ్వుతూ

గోపాలానికి మూర్ఛ వచ్చినంతపనయింది.

"అయితే మీరు నాకు అబద్ధం చెప్పారా? మీరు ఇలా అబద్ధం ఆడారని నేను వూహించనయినాలేదు. నేను నిజమేనని నమ్మాను. అందుకే మళ్ళీ మీకంటబడలేదు సరోజగారూ" అన్నాడు గోపాలం.

"నేను వేసిన ఎత్తు బాగా పనిచేసింది" అని నవ్వింది సరోజ ఆ నవ్వులో నేను గోపాలం శృతికలిపాం.

ఆ తరువాత గోపాలం నాలుగు రోజులున్నాడు మాతో. ఈ నాలుగు రోజులలోనూ సరోజ నేను గోపాలం ఆ మూర్ఛల సంగతి తలచుకొని ఎన్నోసార్లు నవ్వుకొన్నాం.




ఈత

"ఏం తోచడం లేదు, కృష్ణానది ఈ ఒడ్డునుంచి ఆ ఒడ్డు దాకా ఈదుకుంటూ వెళదామా?" అడిగాడు బాబీ, బాలుని.

"అమ్మో సగం దూరం వెళ్ళేసరికి ఆయాసం వస్తే" అన్నాడు బాలు.

"ఏముంది; వెనక్కి తిరిగి వచ్చేద్దాం" అన్నాడు బాబీ.

—విజేంద్రనాథ్ ప్రసాద్ (ఆదోని)



గోపాలానికి ఢిల్లీలో మంచి ఉద్యోగం దొరికిందని వ్రాశాడు. చాల సంతోషించాను. ఒక ఏడాది గడిచిన తరువాత గోపాలం తన పెండ్లికి ఆహ్వానిస్తూ శుభలేఖ పంపాడు. శుభలేఖతో పాటు పెండ్లికూతురి వివరాలు వ్రాశాడు. నీల ఢిల్లీలోనే స్థిరపడిన తెలుగువారి అమ్మాయట. ప్రేమవివాహం కొబట్టి తప్పక రావలసిందిగా మా దంపతుల్ని మరీమరీ కోరుతూ వ్రాశాడు.

కానీ ఆఫీసులో సెలవు దొరక్క గోపాలం పెళ్ళికి వెళ్ళలేకపోయాను. అయితే గోపాలం దంపతుల్ని కలుసుకునే అవకాశం నాకు త్వరలోనే కలిగింది. ఆఫీసు పనిమీద ఢిల్లీ వెళ్ళవలసివచ్చింది.

గోపాలానికి ముందుగానే జాబు వ్రాశాను. స్టేషనుకు రమ్మని. గోపాలం స్టేషనుకు వచ్చాడు. ఇద్దరం ఆటోలో వాడి ఇంటికి వెళ్లాం. కరోల్‌బాగ్‌లో మూడుగదుల ఇల్లు. వసతిగానే వుంది. వెళ్ళగానే తన శ్రీమతిని పరిచయం చేశాడు. నీల చూడముచ్చటగా వుంది. మిత్రునికి గోపాలం సెలక్షన్ బావుందని మనసులోనే అనుకున్నాను.

భోజనాలయ్యేసరికి పదకొండు అయింది. సాయంత్రం పిక్చర్‌కి వెళ్దాం అని ప్రోగ్రాం వేసుకొన్నాం.

మధ్యాహ్నం మూడుగంటలకే నీల కాఫీ-టిఫిన్‌లు అందించింది.

గోపాలంలో ఏదో మార్పువచ్చిందని గమనించాను. వాడు వెనుకటిలా ఉత్సాహంగా లేడు. వాగుడుకాయలా ఉండేవాడల్లా అతి తక్కువగా మాట్లాడుతున్నాడు. పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు గనుక పెద్దమనిషి తరహా అలవాటు చేసుకొన్నాడు అని సరిపుచ్చుకొన్నాను.

ఇంతలో ఉన్నట్టుండి నీల పడిపోయింది. మెలికలు తిరిగిపోతున్నది. నోటిలోంచి నురగలు వస్తున్నాయి. నాకు నీలను చూసి భయం వేసింది.

"డాక్టరుకు ఫోనుచేయరా గోపాలం" అని అరవసాగాను. గోపాలం మాత్రం ఇదేమీ సీరియస్ కాదన్నట్టు నీలకు ఫస్ట్ ఎయిడ్ చేయసాగాడు. చేతిలో తాళం చెవి పెట్టి గుప్పిట మూసివుంచాడు. చన్నీళ్ళు కుమ్మరించి ఏదో టాబ్లెట్ బలవంతాన నీల నోట్లోకి తోశాడు.

నీల పడుతున్న బాధ చూడలేకపోయాను. గోపాలం ఎంతో శాంతంగా నీలకు సపర్యలు చేశాడు. సుమారు ఒక గంటసేపటికి గాని నీల మామూలు మనిషి కాలేదు.

"ఎలా వుందమ్మా ఒంట్లో?" నీలను అడిగాను.

"నాకేం ఫరవాలేదండీ అన్నయ్యగారూ. ఇది ఎప్పుడూ వుండేదేగా. నా బాధల్లా మీ బావగార్ని గురించే. పెళ్ళికిముందే చెప్పాను మీరు నాతో సుఖపడలేరని. నాకు ఫిట్స్ వస్తుంటాయని. కాని మీ బావగారు వినిపించుకొంటేగా" 'నేను నిన్ను ప్రేమించాను. నీకు ఎన్ని రోగాలు వున్నా సరే నేను భరిస్తాను. నిన్నే పెళ్ళాడుతాను' అని మొండిపట్టు పట్టారు. ఇప్పుడు చెప్పండి అన్నయ్యా మీరు. వారేం సుఖపడుతున్నారని నాతో?" అన్నది నీల బాధగా, దాదాపు ఏడుస్తున్న స్వరంతో.

* * *

ఆరోజు ప్రోగ్రామ్ క్యాన్సిల్ అయింది.

నాకు ఆశ్చర్యం వేసింది. గోపాలం తెలిసి తెలిసి ఇలాంటి రోగిష్టి పిల్లను ఎందుకు చేసుకొన్నాడా? అని.

తరువాత ఏకాంతంగా వున్నప్పుడు గోపాలాన్ని అడిగాను. "నీలతో పెళ్ళికి ఎలా ఒప్పుకొన్నావురా?" అని.

"నీల నిజమే చెప్పిందిరా. కాని నేనే నమ్మలేదు. పదోజలాగ అబద్ధం చెప్తున్నదని అనుకున్నాను. అందుకే పెళ్ళాడాను" అన్నాడు గోపాలం నిర్లిప్తంగా.

నాకు మూర్ఛవచ్చినంత పనయింది. *





మీ కమ్మని ఊరగాయలకు
A.S. బ్రాండు పప్పు నూనె
మేన్షను బ్రాండు నువ్వుల
నూనెలనే వాడండి
70 సం॥ నుండి మహిళా
లోకం మెచ్చిన నూనెలు




Sai Krupa

అంబటి సుబ్బన్న అండ్ కో. సామర్లకోట

బ్రాంచిలు :
1) డా॥ పుక్కళ్ళ స్ట్రీట్, తెనాలి ఫోన్ : 150
2) 1-3-166 రాజా మెదలియార్ స్ట్రీట్, కలాసిగూడ, సికింద్రాబాద్ ఫోన్ 76160
విజయవాడ ఫోన్ : 73567 విశాఖపట్నం ఫోన్ 64636
కాకినాడ ఫోన్ : 4777 మద్రాసు ఫోన్ 25980)
బళ్ళారి, గుంతకల్, ఒంగోలు, నంద్యాల, బరంపురం, కలకత్తా
జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజంట్లు కలరు.